11-10-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - యోగాగ్ని ద్వారా పాపాలను భస్మము చేసుకొని సంపూర్ణ సతోప్రధానంగా అవ్వాలి, ఏ పాప కర్మలూ చేయరాదు. "

ప్రశ్న :- సత్యయుగంలో ఉన్నత పదవి ఏ ఆధారం పై లభిస్తుంది? ఇక్కడ ఉన్న ఏ నియమాన్ని (చట్టం) అందరికీ వినిపించాలి ?

జవాబు :- పవిత్రత ఆధారం పై సత్యయుగంలో ఉన్నత పదవి లభిస్తుంది. పవిత్రతను తక్కువగా ధారణ చేయువారు సత్యయుగంలోకి ఆలస్యంగా వస్తారు. పదవి కూడా తక్కువది పొందుకుంటారు. ఇక్కడికి ఎవరైనా వస్తే వారికి '*దానమిస్తే గ్రహణం వదిలిపోతుంది*' అన్న నియమాన్ని వినిపించండి. 5 వికారాలను దానమిస్తే మీరు 16 కళా సంపూర్ణులుగా అవుతారు. పిల్లలైన మీరు కూడా ' మాలో ఏ వికారం లేదు కదా? ' అని మీ హృదయాన్ని ప్రశ్నించుకోండి.

ఓంశాంతి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలైన మీకిప్పుడు స్వర్గ స్థాపన జరుగుతూ ఉందని మనుష్యులకెలా అర్థం చేయించాలో అర్థం చేయిస్తున్నారు. 5 వేల సంవత్సరాల క్రితం కూడా భారతదేశంలో స్వర్గముండేది. లక్ష్మీనారాయణుల రాజ్యముండేది. అప్పుడెంత మంది మనుష్యులుండేవారో ఆలోచించాలి. సత్యయుగం ఆదిలో ఎక్కువలో ఎక్కువ 9 -10 లక్షల మంది ఉంటారు. ప్రారంభంలో వృక్షము చిన్నదిగానే ఉంటుంది. ఇప్పుడు కలియుగ అంత్యంలో వృక్షము ఎంతో పెద్దదిగా అయింది. ఇప్పుడిది తప్పకుండా వినాశనం అవ్వనున్నది. ఇది అదే మహాభారత యుద్ధమని పిల్లలకు తెలుసు. ఈ సమయంలోనే గీతాభగవానుడు రాజయోగాన్ని నేర్పించి దేవీదేవతా ధర్మాన్ని స్థాపన చేశారు. సంగమ యుగంలోనే అనేక ధర్మాల వినాశనం, ఒకే ధర్మ స్థాపన జరిగింది. ఇప్పటికి 5 వేల సంవత్సరాల క్రితం భారతదేశం స్వర్గంగా ఉండేదని, అప్పుడు ఏ ఇతర ధర్మము లేదని కూడా పిల్లలైన మీకు తెలుసు. ఇటువంటి నూతన ప్రపంచాన్ని స్థాపన చేసేందుకు తండ్రి సంగమ యుగంలో వస్తారు. ఇప్పుడు స్థాపన జరుగుతూ ఉంది. పాత ప్రపంచం వినాశన మౌతుంది. సత్యయుగంలో భారతఖండం ఒక్కటే ఉండేది. ఇతర ఏ ఖండమూ లేదు. ఇప్పుడెన్ని ఖండాలున్నాయి. భారతఖండం కూడా ఉంది కానీ ఇందులో ఆది సనాతన దేవీ దేవతా ధర్మము లేనే లేదు. అది ప్రాయ: లోపమైపోయింది. ఇప్పుడు మళ్ళీ పరమపిత పరమాత్మ బ్రహ్మ ద్వారా స్థాపన చేస్తున్నారు. మిగిలిన అన్ని ధర్మాలు వినాశనమైపోతాయి. సత్య, త్రేతా యుగాలలో ఏ ఇతర రాజ్యం లేదని గుర్తుంచుకోవాలి. ఇతర ధర్మాలన్నీ ఇప్పుడు వచ్చాయి. ఎంత దు:ఖము, అశాంతి, గొడవలు ఉన్నాయి. మహా భయంకర మహాభారత యుద్ధము కూడా అదే. ఒకవైపు యూరోపు నివాసులైన యాదవులు కూడా ఉన్నారు. 5 వేల

సంవత్సరాల క్రితం కూడా వీరు ముసలాలు(మిస్సైల్స్) కనుగొన్నారు. కౌరవులు, పాండవులు కూడా ఉండేవారు. పాండవుల వైపు స్వయం పరమపిత పరమాత్మ సహాయకుడుగా ఉన్నారు. గృహస్థ వ్యవహారంలో ఉంటూ నన్ను స్మృతి చేస్తే మీ పాపాలు వృద్ధి చెందవని, పాత వికర్మలు వినాశనమౌతాయని అందరికీ చేయించారు. ఇప్పుడు కూడా తండ్రి తెలియజేస్తున్నారు - సత్యయుగంలో భారతవాసులైన మీరే సతోప్రధానంగా ఉండేవారు. ఇప్పుడు 84 జన్మలు తీసుకుంటూ తీసుకుంటూ, ఆత్మలైన మీరు తమోప్రధానంగా అయిపోయారు. ఇప్పుడు సతోప్రధానంగా ఎలా అవ్వాలి? పతితపావన తండ్రినైన నన్ను స్మృతి చేస్తే మీరు సతోప్రధానంగా అవుతారు. ఈ యోగాగ్ని ద్వారానే మీ పాపాలు భస్మమౌతాయి. ఆత్మ సతోప్రధానంగా అవుతుంది. అప్పుడు మళ్ళీ స్వర్గంలో 21 జన్మల వారసత్వాన్ని పొందుతారు. పోతే ఈ పాత ప్రపంచం వినాశనమయ్యే తీరాలి. భారతదేశం సత్యయుగంలో శ్రేష్ఠాచారిగా ఉండేది. సృష్టి ఆదిలో చాలా కొద్దిమంది మనుష్యులు మాత్రమే ఉండేవారు. భారతదేశం స్వర్గంగా ఉండేది, ఏ ఇతర ఖండమూ లేదు. ఇప్పుడు ఇతర ధర్మాలు వృద్ధి చెందుతూ చెందుతూ వృక్షము ఎంతో పెద్దదిగా అయింది. తమోప్రధాన శిథిలావస్థకు వచ్చింది. ఇప్పుడీ తమోప్రధాన వృక్ష వినాశనం, నూతన దేవీ దేవతా ధర్మానికి చెందిన వృక్ష స్థాపన తప్పకుండా జరుగుతుంది. ఇది సంగమ యుగంలోనే జరుగుతుంది. ఇప్పుడు మీరు సంగమ యుగంలో ఉన్నారు. ఆదిసనాతన



దేవీ దేవతా ధర్మము ఇప్పుడు అంటు కట్టబడుతూ ఉంది. తండ్రి పతిత మనుష్యులను పావనంగా చేస్తున్నారు. వారు మళ్ళీ దేవతలుగా అవుతారు. ఎవరైతే మొదటి నెంబరులో ఉండేవారో, ఎవరైతే 84 జన్మలు తీసుకున్నారో వారే మళ్ళీ మొదటి నెంబరులో వస్తారు. అందరికంటే ముందు దేవీ దేవతల పాత్ర ఉండేది. మొట్టమొదట వారే విడిపోయారు. మళ్ళీ మొదట వారి పాత్రే ఉండాలి కదా. సత్యయుగంలో సర్వగుణ సంపన్నంగా....

ఉండేవారు. ఇప్పుడిది వికారి ప్రపంచం. రెండింటికి రాత్రికి, పగలుకు ఉన్నంత వ్యత్యాసముంది. ఇప్పుడు వికారి ప్రపంచాన్ని నిర్వికారి ప్రపంచంగా ఎవరు తయారు చేయాలి? పావనంగా తయారుచేసే ఓ తండ్రీ! రండి అని పిలుస్తారు. ఇప్పుడు వారు వచ్చారు. తండ్రి అంటున్నారు - ఇప్పుడు నేను మిమ్ములను నిర్వికారులుగా చేస్తున్నాను. ఈ వికారి ప్రపంచం వినాశనమయ్యేందుకు యుద్ధము జరగనున్నది. వారంటున్నారు - ఇప్పుడు ఒకే మతము ఎలా అవ్వాలి? ఇప్పుడు అనేక మతాలున్నాయి కదా. అనేక మతమతాంతరాలలో ఒకే మతమును ఎవరు స్థాపన చేయాలి? తండ్రి తెలుపుచున్నారు - ఇప్పుడు ఒకే మతము స్థాపనౌతూ ఉంది. మిగిలినవన్నీ వినాశనమౌతాయి. పావనంగా ఉన్న ఆది సనాతన దేవీ దేవతా ధర్మమువారే 84 జన్మలు తీసుకొని ఇప్పుడు పతితంగా అయ్యారు. తండ్రి వచ్చి భారతవాసులకు మళ్ళీ స్వర్గ వారసత్వాన్ని ఇస్తున్నారు అనగా అసురుల నుండి దేవతలుగా చేస్తున్నారు. తండ్రి అంటున్నారు - ' నన్ను స్మృతి చేస్తే మీరు పతితుల నుండి పావనంగా అవుతారు' అని మీరు ఎవరికైనా తెలుపవచ్చు. ఇప్పుడు మీరు జ్ఞాన చితి పై కూర్చోండి. అలా కూర్చున్నందున మీరు పావనంగా అవుతారు. మళ్ళీ రావణ రాజ్యంలో కామచితి పై కూర్చొని కూర్చొని భ్రష్టాచార ప్రపంచంగా తయారయ్యింది . ఇప్పటికి 5 వేల సంవత్సరాల క్రితం మీరు దేవీ దేవతలుగా ఉండేవారు. అప్పుడు కొద్ది మంది మనుష్యులు మాత్రమే ఉండేవారు. ఇప్పుడు చాలా అసురులుగా అయ్యారు. ఇతర ధర్మాలు కూడా చేరినందున వృక్షము పెద్దదైపోయింది. ఇప్పుడు ఈ వృక్షముశిథిలావస్థకు వచ్చిందని తండ్రి అర్థం చేయిస్తున్నారు. నేను మళ్ళీ ఏకమత రాజ్యాన్ని స్థాపన చేస్తానని తండ్రి చెప్తున్నారు. భారతవాసులు కూడా ఒకే ధర్మము, ఒకే మతము ఉండాలని అంటున్నారు. సత్యయుగంలో ఒకే ధర్మముండేదని భారతవాసులు మర్చిపోయారు. ఇక్కడ అనేక ధర్మాలున్నాయి. ఇప్పుడు తండ్రి వచ్చి మళ్ళీ ఒకే ధర్మాన్ని స్థాపన చేస్తున్నారు. పిల్లలైన మీరిప్పుడు రాజయోగాన్ని నేర్చుకుంటున్నారు. తప్పకుండా భగవంతుడే రాజయోగాన్ని నేర్పిస్తారు. ఇది ఎవ్వరికీ తెలియదు. ప్రదర్శినీని ఎవరైనా ప్రారంభించేందుకు వచ్చినప్పుడు వారికి కూడా - మీరు దేనిని ప్రారంభిస్తున్నారనే విషయాన్ని అర్థం చేయించండి. తండ్రి ఈ భారతదేశాన్ని స్వర్గంగా తయారు చేస్తున్నారు. మిగిలిన నరకవాసులంతా వినాశనమవుతారు. వినాశనానికి ముందే తండ్రి నుండి వారసత్వంతీసుకోదలచిన వారు వచ్చి తెలుసుకోండి. ఈ బి.కెల ఆశ్రమంలోని వారు క్రొత్తగా వచ్చిన వారికి ఏడురోజుల భట్టీ క్లాసు నిర్వహిస్తారు. ఈ పంచ వికారాలు తొలగిపోయేందుకు వారు ఈ 7 రోజుల క్లాసు తీసుకోవాలి. దేవతలలో ఈ పంచ వికారాలు ఉండవు. ఇప్పుడు పంచ వికారాలను దానమివ్వాలి. అప్పుడే గ్రహణం వదిలిపోతుంది. దానమిస్తే గ్రహణం వదిలిపోతుంది. తర్వాత మీరు 16 కళా సంపూర్ణులుగా అవుతారు. భారతదేశం సత్యయుగంలో 16 కళా

సంపూర్ణంగా ఉండేది. ఇప్పుడు ఒక్క కళ కూడా లేదు. అందరూ నిరుపేదలుగా అయిపోయారు. ఎవరైనా ప్రారంభోత్సవం చేసేందుకు వస్తే వారికి - పంచ వికారాలను దానమిస్తే గ్రహణం వదిలిపోతుందని తండ్రి చెప్తున్నారని ఇక్కడి నియమాన్ని తెలిపించండి. మీరు 16 కళా సంపూర్ణ దేవతలుగా అవుతారు. పవిత్రత అనుసారం పదవి పొందుతారు. ఒకవేళ ఏవైనా కళలు తక్కువైతే జన్మ కూడా ఆలస్యంగా తీసుకుంటారు. వికారాలను దానమివ్వడం మంచిదే కదా! చంద్రునికి గ్రహణం పట్టినప్పుడు ఇంతకు ముందు బ్రాహ్మణులు దానం తీసుకునేవారు. ఇప్పుడు బ్రాహ్మణులు గొప్పవారయ్యారు. పేదవారు భిక్షము అడుక్కుంటూ ఉంటారు. పాత బట్టలు మొదలైనవి కూడా తీసుకుంటూ ఉంటారు . వాస్తవానికి బ్రాహ్మణులు పాత బట్టలు తీసుకోరు. వారికి కొత్త వస్త్రాలిస్తారు. భారతదేశం 16 కళా సంపూర్ణంగా ఉండేదని, ఇప్పుడు ఇనుపయుగంగా అయిపోయిందని మీరు అర్థం చేయిస్తారు. 5 వికారాల గ్రహణం పట్టి ఉంది. ఇప్పుడు మీరు ఆ పంచ వికారాలను దానమిచ్చి ఈ అంతిమ జన్మలో పవిత్రంగా ఉంటారు. కావున నూతన ప్రపంచానికి యజమానులుగా అవుతారు. స్వర్గంలో చాలా కొద్దిమంది మాత్రమే ఉండేవారు. తర్వాత వృద్ధి చెందారు. ఇప్పుడు వినాశనం కూడా మీ ముందే నిలబడి ఉంది. తండ్రి అంటున్నారు - పంచ వికారాలను దానమిస్తే గ్రహణం వదిలిపోతుంది. ఇప్పుడు మీరు శ్రేష్ఠాచారులుగా అయి స్వర్గంలో సూర్యవంశ రాజ్యాన్ని తీసుకోవాలంటే భ్రష్ఠాచారాన్ని వదిలేయాల్సి వస్తుంది. 5 వికారాలను దానమివ్వండి. మేము సర్వ గుణ సంపన్నంగా, సంపూర్ణ నిర్వికారులుగా అయ్యామా అని మీ హృదయంలో ప్రశ్నించుకోండి. నారదుని ఉదాహరణ ఉంది కదా. ఒ క్క వికారమున్నా లక్ష్మిని ఎలా వరించగలరు? ప్రయత్నిస్తూ ఉండండి. మలినాలను కాలుస్తూ ఉండండి. బంగారు కరిగేటప్పుడు అగ్ని చల్లారిపోతే మలినాలు తొలగిపోవు. అందువలన తీవ్రమైన అగ్నిలో కరిగిస్తారు. మురికి వేరైనప్పుడు మూసలో పోస్తారు. తండ్రి స్వయంగా చెప్తున్నారు - వికారాలకు వశమవ్వకండి. తీవ్ర వేగంతో పురుషార్థం చేయండి. మొదట పవిత్రంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయండి - బాబా, మీరు పావనంగా చేసేందుకు వచ్చారు, మేము ఎప్పుడూ వికారాలకు వశమవ్వము. దేహీ - అభిమానులుగా అవ్వాలని తండ్రి ఆత్మలైన మనకు అర్థం చేయిస్తున్నారు. వారు సుప్రీమ్ ఆత్మ.' మనము పతితులుగా అయ్యాము ' అని మీకు తెలుసు. సంస్కారం ఆత్మలోనే ఉంటుంది. నేను మీ తండ్రిని, ఆత్మలైన మీతో మాట్లాడుతున్నాను. నేను మీ తండ్రిని, పరమాత్మను అని ఇంకెవ్వరూ చెప్పలేరు. పావనంగా చేసేందుకు నేను వచ్చాను. మీరు మొట్టమొదట సతోప్రధానంగా ఉండేవారు, తర్వాత సతో, రజో, తమోలోకి వచ్చారు, ఇప్పుడు తమోప్రధానంగా అయ్యారు. ఇప్పుడు పంచ తత్వాలు కూడా తమోప్రధానంగా ఉన్నాయి.అందువలన దు:ఖమిస్తున్నాయి. ప్రతి వస్తువు దు:ఖమునిస్తుంది. ఈ తత్వాలే సతోప్రధానంగా అయినప్పుడు

సుఖమునిస్తాయి. దాని పేరే సుఖధామము. ఇది దు:ఖధామము. సుఖధామంలో అనంతమైన తండ్రి వారసత్వముంటుంది. దు:ఖధామంలో రావణుని వారసత్వముంది. ఇప్పుడు శ్రీమతమును ఎంత అనుసరిస్తారో అంత ఉన్నతంగా అవుతారు. కల్ప-కల్పము వీరు ఇలాగే పురుషార్థం చేస్తారని ప్రసిద్ధమౌతుంది. ఇది కల్ప-కల్పపు ఆట. ఎవరు ఎక్కువ పురుషార్థం చేస్తున్నారో వారు వారి రాజ్యభాగ్యాన్ని తీసుకుంటూ ఉన్నారు. పురుషార్థం సరిగ్గా చేయకుంటే వారు మూడవ గ్రేడ్‌లోకి వెళ్ళిపోతారు. ప్రజలలో కూడా ఏమౌతారో తెలియదు. లౌకిక తండ్రి కూడా నీవు నా పేరు చెడగొడ్తున్నావు, ఇంటి నుండి బయటికి



వెళ్ళిపో అని గెంటేస్తాడు. అనంతమైన తండ్రి కూడా చెప్తున్నారు - మీకు మాయ చెంపదెబ్బ ఎలా తగుల్తుందంటే సూర్యవంశంలో, చంద్రవంశంలో రానే రారు. మీకు మీరే చెంపదెబ్బ వేసుకుంటారు. తండ్రి ఏమో వారసులుగా అవ్వండి అని అంటున్నారు. రాజ్య తిలకం తీసుకోవాలనుకుంటే నన్ను స్మృతి చేయండి. ఇతరులకు కూడా మీరు రాజులుగా అవుతారనే స్మృతిని ఇప్పించండి. నెంబరువారుగా ఉంటారు కదా. కొందరు బ్యారిస్టర్లు ఒక్కొక్క కేసుకు లక్షల రూపాయలు సంపాదిస్తారు. కొంతమందికి ధరించేందుకు కోటు కూడా ఉండదు. పురుషార్థము పై ఆధారపడి ఉంటుంది కదా. పురుషార్థము చేస్తే మీరు కూడా ఉన్నత పదవిని పొందుతారు. మనుష్యుల నుండి దేవతలుగా అవ్వాలి. యజమానులుగానైనా అవ్వండి, ప్రజలుగానైనా అవ్వండి. ప్రజలలో కూడా నౌకర్లు, చాకర్లుగా అవుతారు. విద్యార్థి నడవడికల ద్వారా టీచర్లు అర్థం చేసుకుంటారు. ఆశ్చర్యమేమంటే ముందు వచ్చిన వారి కంటే వెనుక వచ్చినవారు తీవ్రంగా ముందుకు వెళ్తారు

ఎందుకంటే ఇప్పుడు రోజురోజుకు రిఫైన్ పాయింట్లు లభిస్తూ ఉంటాయి. అంటు కడ్తూ ఉంటారు. ముందు వచ్చినవారు కొంతమంది పారిపోయారు. కొత్తవారు కలుస్తూ ఉంటారు. కొత్త కొత్త పాయింట్లు లభిస్తూ ఉంటాయి. చాలా యుక్తిగా అర్థం చేయించ బడ్తుంది. తండ్రి అంటున్నారు - నేను మీకు చాలా రహస్యయుక్త, రమణీయమైన విషయాలు వినిపిస్తాను. దాని ద్వారా మీరు వెంటనే నిశ్చయబుద్ధి గలవారిగా అవ్వండి. నా పాత్ర ఎంతవరకు ఉందో, అంతవరకు మిమ్ములను చదివిస్తూ ఉంటాను. ఇది కూడా డ్రామాలో నిశ్చయమై ఉంది. కర్మాతీత స్థితిని పొందుకున్నప్పుడు మీ చదువు పూర్తి అవుతుంది. పిల్లలు కూడా అర్థం చేసుకుంటారు. చివర్లో పరీక్షా ఫలితాలు తెలుస్తాయి కదా. ఈ చదువులో నెంబరువన్ విషయము - '*పవిత్రత* '. తండ్రి స్మృతి ఎంతవరకు ఉండదో, తండ్రి సేవ చేయరో అంతవరకు విశ్రమించరాదు. మీరు మాయతో యుద్ధం చేస్తున్నారు. రావణుని కాలుస్తారు కానీ రావణుడెవరో వారికి తెలియదు. దశరా పండుగ చాలా బాగా జరుపుకుంటారు. ఇప్పుడు మీకు ఆశ్చర్యమౌతుంది - భగవంతుడైన రాముని భగవతి అయిన సీత దొంగలించబడింది, తర్వాత రాముడు వానర సైన్యాన్ని తీసుకున్నారు. ఈ విధంగా ఎప్పుడైనా జరుగుతుందా? కొంచెం కూడా అర్థము చేసుకోరు. ప్రదర్శనీకి వస్తూనే మొట్టమొదట తెలపాలి - భారతదేశంలో ఈ లక్ష్మీనారాయణుల రాజ్యమున్నప్పుడు ఎంతమంది మనుష్యులుండవచ్చు. ఇది 5 వేల సంవత్సరాల క్రితపు మాట. ఇప్పుడిది కలియుగము, అదే మహాభారత యుద్ధం కూడా ఉంది. తండ్రి వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తున్నారు. వినాశనం కూడా జరుగుతుంది. ఇక్కడ ఒకే ధర్మము, ఒకే మతము ఎలా అవుతుంది అనగా శాంతి ఎలా వస్తుంది? ఒకే మతముగా అయ్యేందుకు ఎంతగా తల బాదుకుంటారో, అంత ఎక్కువగా కొట్లాడుకుంటారు. తండ్రి అంటున్నారు - ఇప్పుడు నేను వారందరితో పరస్పరం యుద్ధము చేసుకునేలా చేసి మీకు వెన్ననిచ్చేస్తాను. తండ్రి తెలుపుతున్నారు - ఎవరు చేస్తారో, వారే పొందుతారు. కొంతమంది పిల్లలు తండ్రి కంటే ఉన్నతంగా అవ్వగలరు. మీరు నా కంటే ధనవంతులుగా, విశ్వానికి అధికారులుగా అవుతారు. నేను కాను. నేను పిల్లలైన మీకు నిష్కామ సేవ చేస్తాను. నేను దాతను. నేను శివబాబాకు 5 రూపాయలిస్తున్నానని భావించకండి. శివబాబా నుండి 5 పదమాలు స్వర్గంలో తీసుకుంటారు. కనుక ఇది ఇవ్వడమౌతుందా? ఒకవేళ మేము ఇస్తున్నామని భావిస్తే, శివబాబాను చాలా అవమానపరచినట్లు అవుతుంది. తండ్రి మిమ్ములనెంత ఉన్నతంగా తయారు చేస్తున్నారు! మీరు శివబాబా ఖజానాకు 5 రూపాయలిస్తారు. బాబా మీకు 5 కోట్లు ఇస్తారు. గవ్వ నుండి వజ్ర సమానంగా తయారుచేస్తారు. మేము శివబాబాకిచ్చామా అని ఎప్పుడూ సంశయపడకండి. వీరు ఎంత భోలానాథుడు! ఎప్పుడూ మేము తండ్రికిస్తున్నామనే ఆలోచనే రాకూడదు. మనము బాబాకు ఇవ్వడం లేదు.

శివబాబా నుండి 21 జన్మలకు వారసత్వం తీసుకుంటాము. శుద్ధ భావంతో ఇవ్వకుంటే ఎలా స్వీకరిస్తారు. అన్ని విషయాల జ్ఞానము బుద్ధిలో ఉంచుకోవాలి. ఈశ్వరార్థము దానం చేస్తారు. ఈశ్వరుడేమైనా ఆకలితో ఉన్నారా? లేదు, మాకు మరో జన్మలో లభిస్తుందని భావిస్తారు. ఇప్పుడు తండ్రి కూర్చొని మీకు కర్మ-అకర్మ-వికర్మల విధానం అర్థం చేయిస్తున్నారు. ఇక్కడ చేసే కర్మలన్నీ వికర్మలుగానే ఉంటాయి ఎందుకనగా ఇది రావణ రాజ్యము. సత్యయుగంలో కర్మలు అకర్మలుగా ఉంటాయి. ఇప్పుడు నేను మిమ్ములను ఆ ప్రపంచంలోకి బదిలీ చేస్తాను. అక్కడ మీ ద్వారా వికర్మలే జరగవు. పిల్లలు చాలామంది అవుతారు. తర్వాత మీ డబ్బు కూడా తీసుకుని ఏం చేస్తారు. పనికిరానివితీసుకునేందుకు నేను అనుభవం లేని వ్యాపారస్థుడను కాను. తర్వాత తీసుకొని ఏం చేయాలి? దానికి ప్రతిఫలాన్ని తప్పకుండా ఇవ్వాల్సి వస్తుంది. నేను పక్కా వ్యాపారిని కనుక ఇక అవసరం లేదని చెప్పేస్తాను. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము :-

1. తీవ్ర వేగంతో పురుషార్థం చేసి వికారాల మలినాలను యోగాగ్నిలో కరిగించి వేయాలి. పవిత్రంగా ఉంటామని పూర్తిగా ప్రతిజ్ఞ చేయాలి.
2. కర్మ-అకర్మ-వికర్మల గతిని బుద్ధిలో ఉంచుకొని తమ సర్వస్వాన్ని నూతన ప్రపంచం కొరకు ట్రాన్స్‌ఫర్(బదిలీ) చేయాలి.

వరదానము :- " మీ బుద్ధి రూపి నేత్రాన్ని క్లియర్ మరియు కేర్‌ఫుల్‌గా ఉంచుకునే మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్, పవర్ ఫుల్ భవ "

ఎలాగైతే జ్యోతిష్కులు తమ జ్యోతిష్య జ్ఞానంతో, గ్రహాల జ్ఞానంతో రాబోయేఆపదలను తెలుసుకుంటారో, అలా పిల్లలైన మీరు అడ్వాన్స్‌గా మాయ ద్వారా వచ్చే పేపర్లను పరిశీలించి పాస్ విత్ ఆనర్‌గా(గౌరవపూర్వకంగా ఉత్తీర్ణులు) అయ్యేందుకు మీ బుద్ధి రూపి నేత్రాన్ని క్లియర్‌గా (స్పష్టంగా) చేసుకోండి మరియు కేర్‌ఫుల్‌గా(జాగ్రత్తగా)ఉండండి. రోజురోజుకు స్మృతి శక్తి లేక సైలెన్స్ శక్తిని పెంచుకోండి. దీని ద్వారా ఈ రోజు ఏదో జరుగుతుంది అని ముందే తెలుస్తుంది. మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్‌గా, శక్తిశాలిగా అయినారంటే ఎప్పుడూ ఓటమి జరగదు(ఓడిపోరు).

స్లోగన్ :- " పవిత్రతే నవీనత, అంతేకాక ఇదే జ్ఞానానికి పునాది. "

-: ఓంశాంతి :-